## మిరామియాకోడు ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ నాగరాణి





**పోడూరు, పెన్ పవర్, జూలై – 26:** భీమవరం పట్టణంలోని మెంటే వారి తోట రెండో వార్డులో మిరామియాకోడు ముంపు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మిరామియా కోడు ఏటా కురిసే భారీ వర్షాలు, వరదలు కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ముంపునకు గురవుతుందన్నారు. చిన్న పిల్లలు డ్రైయిన్ లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. ఈ ప్రమాద బారి నుండి కాపాడాలని కలెక్టర్ వద్ద స్థానికులు విన్నవించారు. కలెక్టర్ స్పందించి డ్రైయిన్ పై రక్షణ గోడ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ఇసుక లోడింగ్ ఛార్జ్ 20 రూ, పెంపుకి కమిటీ ఆమోదం



**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ జూలై 26:** కపిలేశ్వరపురం ఇసుక స్టాక్ యార్డ్ రోడ్డుకు దిగువన లోతుగా ఇరుకుగా మట్టితో ఉండడంతో ప్రతిరోజు కొబ్బరి ఆకులతో దారి వేయడం మూలంగా లోడింగ్ ఛార్జ్ 20 రూపాయలు పెంచడానికి జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆమోదముద్ర వేసిందని జిల్లా కలెక్టర్ , జిల్లా ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ ప్రకటించారు. శుక్రవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వ హించారు. జిల్లా వ్యాప్తంగా 6 స్టాక్ యార్డులలో ఇసుక పరిమాణం సరఫరా ఆన్లైన్ డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్వహణ, అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులపై విచారణ డి-సిల్టేషన్ పాయింట్లు ఎంపిక, ఒక వ్యక్తికి ఆధార్ కార్డు పై రోజువారి 20 మెట్రిక్ టన్నులు ఇసుక సరఫరా అంశాలపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సరాసరి ఒక్కొక్క స్టాక్ యార్డ్ నుండి ఎన్ని వాహనాలు లో ఇసుక తరలి స్తున్నది ఏ మేరకు స్టాక్ యార్డులలో ఇసుక నిల్వలు ఉన్నాయి అనే వివ రాలను ఆర్డీవో లను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తికి ఆధార్ కార్డు పై రోజువారి కేవలం 20 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని ఆదేశించారు. 20 మెట్రిక్ టన్నులకు మించి సరఫరా కాకుండా పటిష్ట మైన పర్యవేక్షణ వ్యవస్థను ఆర్డీవోలు అమలు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా డీసిల్టేషన్ పాయింట్లు 21 నీ ఎంపిక చేయడం జరిగిందని, వీటికి అన్ని విధాల అనువైన స్టాక్ యాడ్ లను రోడ్డుకు సమీపంలో ఎంపిక చేయాలని ఆర్డీవోలను ఆదేశిం చారు. ఈ 21 పాయింట్లు నుండి మత్స్యకార సొసైటీల వారు బోట్ల ద్వారా ఇసు కను మాన్యువల్ గా త్రవ్వకాలు నిర్వహించి స్టాక్ యార్డులకు తరలిం చడం జరుగుతుందన్నారు. జల వనరుల శాఖ అధికారులు 21 రీచు లకు జియో కోఆర్డినేట్స్ రూపొందిం చి కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ వారికి సమర్పించాలన్నారు. ఈ ప్రక్రియలో కోస్టల్ రీజియన్ జోన్ నిబంధనలు తప్పని సరిగా ఆచరించాలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారులు స్టాక్ యార్డులలో ఇసుక లోడైన పిదప వాటరింగ్, తార్పాలిన్లు ఏర్పాటు చర్యలు తప్పనిసరిగా వాహన దారులు పాటించేలా చర్యలు గైకొని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు అధికారుల రూపొందించిన రవాణా చార్జీల ముసాయిదాయి పై మరొక సారి ఇసుక బల్క్ వినియోగదా రులు రవాణా ఏజెన్సీల ప్రతిని ధులతో రవాణా చార్జీలు విషయమై చర్చించి నిర్దిష్టమైన ధరలను నిర్దేశిం చాలని సూచించారు. తదుపరి కమిటీ సమా వేశంలో రవాణా ధరల పట్టిక పై ఆమోదం తెలపడం జరుగుతుం దన్నారు. ఆర్డీవోలు డిఎస్పీలు స్టాక్ యాడ్లు వద్ద

-4 లో

## పెన్ పవర్ వార్తకు స్పందన





**తాళ్ళపూడి, పెన్ పవర్, జూలై 26:** అన్నదేవరపేట బీసీ కాలనీలోని సెంటర్ 8 అంగన్వాడీ ప్రీ స్కూల్లో పిల్లలకి ఇచ్చే గుడ్లు కుళ్లిపోయి రావటం జరిగిందని పెన్ పవర్ దిన పత్రికలో శుక్రవారం ప్రచురించడం జరిగింది. ఈ వార్తపై స్పందించిన సీడీపీఓ మమ్మి ఆదేశాల మేరకు సూపర్వైజర్ భాగ్య కుమారి అంగన్వాడీ ప్రీ స్కూల్లోని కుళ్ళిన గుడ్లను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా సెంటర్ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలకు పంపిణీ చేసిన గుడ్లు భాగానే ఉన్నాయని, అందరికి ఇవ్వగా మిగిలిన అట్టలో 30 గుడ్లు పాడైనట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ ని పిలిపించి వెను వెంటనే కుళ్ళిన గుడ్లను రీప్లేస్ చేయాలని, ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా చూసుకోవాలి నోటీస్ జారీ చేయడం జరిగిందని సీడీపీఓ మమ్మి తెలియజేశారు. అదేవిధంగా స్థానిక యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య పిల్లలకు పంపిణీ చేసే గుడ్ల విషయంలో జాగ్రత్తగా లేకపోతే, పై అధికారులకు తెలిపి కాంట్రాక్టు క్యాన్సిల్ చేయడం జరుగుతుందని కాంట్రాక్టర్ కు సూచించారు. మళ్ళీ ఇటువంటివి పునరావృతం కావని తెలిపారు.

# మంత్రి ఆదేశం .. సాయిదుర్గ ఏజెన్సీ బేఖాతరు



- -మధ్యాహ్న భోజనం -సమస్యలతో సతమతం
- -రుచించని మిడ్డేమీల్స్ చేయికడగని విద్యార్థులు
- -భోజన సమస్యపై నేతలకు విద్యార్థుల ఫిర్యాదు
- -మిడ్డే మీల్స్ పరిశీలించిన నేతలు
- -ఎవరైతే మాకేంటీ? మేమింతే!

**కాజులూరు, పెన్‌పవర్, జూలై26:** మండల పరిధిలోని గొల్లపాలెం హైస్కూల్లో మధ్యాహ్న భోజనం బాగుండుటలేదని ఆరేళ్లుగా విద్యార్థులు మొరపెట్టుకుంటున్న తమ సమస్యలు పట్టించుకోవడంలేదని విద్యార్థులు తల్లిదండ్రులు, రాజకీయనేతలవద్ద మొరపెట్టుకున్నారు. ఇలా కొన్నేళ్లుగా పిల్లలు అటు ఉపాధ్యాయులకు, ఇటు మంత్రులకు చెప్పుకుంటూనే వచ్చారు. అయితే విద్యార్థులు మారుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, మంత్రులు కూడా మారిపోయారు. అయినా విద్యార్థుల సమస్యమాత్రం అలానే ఉంది. మంత్రులు, ప్రభుత్వాలు మారినా విద్యార్థుల సమస్య మాత్రం మారకపోవడం గమనార్హం. ఇదే విషయం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి కొంతమంది తీసుకెళ్లారు. ఈనేపథ్యంలో జూలై 1న మంత్రి సుభాష్ గొల్లపాలెం హైస్కూల్ కు ఆకస్మికంగా సందర్శరించారు. నేరుగా ఆయన విద్యార్థులతో కొంతసేపు మాట్లాడి, స్కూల్ సౌకర్యాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా మిడ్డేమీల్స్ రుచికరంగా ఉండటంలేదని మంత్రికి వివరించారు. దీంతో ఆయన ప్రభుత్వం ఇచ్చే రైస్‌ను పరిశీలించి, అనంతరం మిడ్డేమీల్స్ సాయిదుర్గా ఏజన్సీతో మంత్రి మాట్లాడారు. ఆమె ప్రభుత్వం ఇస్తున్నవే మేము వండుతున్నామని సమాధానం ఇచ్చారు. మీరు భోజనాలు సక్రమంగా వండటంలేదని నా దృష్టికి ఫిర్యాదులు వచ్చాయి. అయినా రెండు ఏజన్సీలు చేయాల్సి ఉండగా మీరు ఒక్కరే ఎందుకు చేస్తున్నారని ఆమెను ప్రశ్నించారు. మీరు పద్దతి మార్చుకోండి మరోసారి ఫిర్యాదు వస్తే ఏజన్సీ మార్పు ఖాయమని రాష్ట్ర కార్మికశాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. అనంతరం కాకినాడ విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ పి.నాగేశ్వరరావు జూలై 12 గొల్లపాలెం హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులందరితో సహపంక్తి భోజనాలు చేశారు. ఆరోజు 20 మంది విద్యార్థులకు భోజనాలు తక్కువ రావడం ఆయన గమనించారు. భోజనాలు ఎందుకు తక్కువ వచ్చాయని ఆయన సాయిదుర్గా ఏజన్సీని ప్రశ్నించారు. పిల్లలు సరిగా తినడంలేదని ఆమె సమాధానం ఇచ్చినట్లు ఆయన మీడియాకు వివరించారు. భోజనాలు పిల్లలు తినేలా లేవని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ తీరు మార్చుకోండి, విద్యార్థులు అందరూ తినేలా చూడండి ,గతంలో రెండు ఏజెన్సీలు పనిచేసేటప్పుడు విద్యార్థులు ఎక్కువ శాతం తినేవారని ఆయన గుర్తుచేశారు. మీరు సరిగా వంట చేయలేక పోతే మీరు తప్పుకోవచ్చని అడిషనల్ డైరెక్టర్ సూచించారు. పద్దతి మారకపోతే మరో ఏజెన్సీని కి బాధ్యతలు బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

-4 లో




## బాధితులను ఆదుకోవడమే మానవత్వం: కలెక్టర్ నాగరాణి

వివేకానంద సేవా సమితి సహకారంతో 250 మంది సాయం

**పోడూరు,. పెన్ పవర్, జూలై -26:** కష్టకాలంలో ఉన్న పేద, మధ్యతరగతి బాధితులను ఆదుకోవడమే మానవత్వం అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం స్థానిక మెంటేవారితోట 2వ వార్డులో అధిక వర్షాల కారణంగాముంపునకు గురైన బాధితులకు శ్రీ విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వివేకానంద సేవా సమితి సహకారంతో రగ్గులు, పుస్తకాలు, గ్లాస్ లను జిల్లా కలెక్టరు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వరద కారణంగా ముంపునకు గురై స్థానిక పేద, మధ్య తరగతి ప్రజల జీవనం కష్టంగా మారిందన్నారు. ఈ తరుణంలో సాయి మన్నించి అండగా నిలవడం ఆదుకోవడం మానవత్వానికి నిదర్శనం స్పష్టం చేశారు. 10 ఏళ్లుగా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, అందరికీ ఆదర్శనీయం అన్నారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్, కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 250 మంది ముంపు బాధితులకు వివేకానంద సేవా సమితి సౌజన్యంతో రగ్గులు, 66 మంది చిన్నారులకు గ్లాస్ లు, పుస్తకాలు బిస్కెట్స్ పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు వేగిరాజు శివవర్మ, నారాయణరాజు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనరు చెరుకవాడ రంగసాయి, సభ్యులు కంతేటీ వెంకట రాజు, నందమూరి రాజేష్, వబిలిశెట్టి రామకృష్ణ, విఆర్వో అడపా శ్యామ్, ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ మెంటే పార్ధసారధి, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు ఎద్దు ఏసు పాదం, మెంటే గోపి, స్థానిక నాయకులు మెంటే మనోజ్, తోట సురేష్, బాతు నరేష్, వినుకొండ రాంబాబు, నక్క బెనర్జీ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సమీక్ష సమావేశం.







**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 26:** రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఆదాయాన్ని ఆశించకుండా వినియోగదారుల కొరకు ఉచిత ఇసుక పాలసీ 2024ను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ఎంతో పారదర్శంగా అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. శు క్రవారం ముఖ్య కార్యదర్శి వివిధ జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉచిత ఇసుక పాలసీ 2024 అమలు పై దిశా నిర్దేశం చేశారు.ఇసుక మెకానిజం ఉచిత ఇసుక సమాచార వెల్లడి భవిష్యత్ లో లభ్యత, సమర్థవం తమైన ప్రణాళిక , ఇసుక నిల్వలపై వారం వారీ సమీక్ష, రవాణా చార్జీలు విధింపు జిల్లాల వారిగా ఇసుక నిల్వవలు సంవత్సర కార్యాచరణ ప్రణాళికను డిమాండ్ సప్లై కి అనుగుణంగా పూర్తి చేయడం, డిసిల్టేషన్ పాయింట్లు లో ఇసుక నిల్వలు,ముందస్తు ప్రణాళికలపై జిల్లా కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రవాణా ధరలు కమిటీ రవాణాశాఖ అధికారుల సమన్వయంతో నిర్ణయించి పటిష్టంగా అమలు చేయాలన్నారు ఉచిత ఇసుక సరఫరాలో వస్తున్న ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కార దిశగా తగు చర్యలు గైకొనా లన్నారు.అక్రమ ఇసుక పై పూర్తి నియంత్రణ ఉండాలన్నారు వినియోగ దారులకు సరసమైన ధరలకు ఇసుకను అందుబాటులో ఉంచాలని,ఇసుక కార్యకలాపాలపై పారదర్శకత ఉండాలన్నారు సమర్థ వంతమైన విజిలెన్స్ మరియు మానిటరింగ్ మెకానిజం ద్వారా అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు ఇటువంటి ఆస్కారం లేకుండా కార్యకలాపాలు నిర్వహించాలన్నారు .పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అక్రమ ఇసుక తవ్వకాలను తగ్గించడానికి, సుప్రీంకోర్ట్, జాతీయ గ్రీన్ టేబుల్ జారీ చేసిన అన్ని పర్యావరణ నిబంధనల కనుగుణంగా. ఇసుక తవ్వకాలు నిర్వహించాలన్నారు.. ప్రైవేట్ ఏజెన్సీలు నిర్వహిస్తున్న డిపోల్లో ఉన్న ఇసుక నిల్వలను డీఎల్ఎస్సీ స్వాధీనం చేసుకోవాల న్నారు. స్టాక్‌యార్డ్ ఇన్‌చార్జ్‌లను, స్టాక్ యార్డులు నిర్వహణ సజావుగా సాగేం దుకు ప్రతి స్టాక్ యార్డుకు పర్యవేక్షణ కొరకు సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ . బోట్స్ మెన్ సొసైటీల వివరాలను సేకరించి, సొసైటీలకు సంబంధించిన బోట్లకు పోర్టు, ఫిషరీస్ నుండి చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయో గుర్తించి నివేదిక రూపొందించాలని జిల్లా మత్స్య శాఖను ఆదేశించడం జరిగింద న్నారు ఇసుక అక్రమ తవ్వకాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశ్యంతో ఉచిత ఇసుక పాలసీని ప్రభుత్వం తీసుకొ చ్చిందని . సీనరేజ్, ఇసుక తవ్వ కాలు, రవాణా ఖర్చులు వంటి నామ మాత్ర రుసుముల చెల్లిం పులు పారదర్శకంగా ఉండేందుకు ఆన్లైన్ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నామన్నారు. నగదు లావాదేవీలు లేకుండా పూర్తిగా డిజిటల్ చెల్లింపులు మాత్రమే స్వీకరించేలా కార్యచరణ అమలు అవుతో%శీ%దన్నారు. ఏ రోజు కారోజు జరిగిన ఇసుక విక్రయాల వివరాల తో పాటు, స్టాక్ యార్డులలో ఇసుక నిల్వల సమాచారాన్ని కూడా ఎప్ప టికప్పుడు వెబ్సైట్లో పొందు పరుస్తు న్నామన్నారుఇసుక ధరను మొత్తం జిల్లాకు ఏకరూప ధరను నిర్ణయిం చిందని, మెట్రిక్ టన్నుకు రూ. 245/- %శ్రీ% లుగా నిర్ణయించామన్నారు ఇసుక ధర ఇసుక వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుం దన్నారు. రవాణా ఛార్జీల సీలింగ్ పరిమితిని కమిటీ, భౌగోళిక స్థితిగతులు ఆధారంగా నిర్ణయిం చడం జరిగిందన్నారు వాహనాలలో తీసుకెళ్తున్న ఇసుకను నీటి పిచికారీ చేయడం రవాణా సమయంలో చిందటం దుమ్ము ఉద్గారాలను నివారించడానికి టార్పాలిన్ షీట్‌లతో ఇసుక రవాణా వాహనాలను కవరు చేయడం జరుగుతో%శీ%దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనులు కనిజాభివృద్ధి సంస్థ అధికారి సాయిరాం సింగ్ గోదావరి ఎడ్వర్డ్స్ ఈ ఈ కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మల కలిసిన తెదేపా సీనియర్ నాయకులు

- పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన పెద్దబాబు, రవి



**పోడూరు, పెన్ పవర్, జులై -26:**
రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును టిడిపి సీనియర్ నాయకులు జిల్లా తెలుగు రైతు కార్యదర్శి రాచకొండ విశ్వనాథం (పెద్దబాబు), పాలకొల్లు నియోజకవర్గం యువ నాయకుడు పెనుమదం గ్రామ టీడీపీ సోషల్ మీడియా కన్వీనర్ నామవరపు రవికుమార్ (యాన్.ఆర్.కే) మంత్రి ఛాంబర్ లో శు క్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పాలకొల్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు అత్యధిక మెజారిటీతో గెలుపొంది ప్రాముఖ్యమైన జలవనరుల శాఖకు మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం పాలకొల్లు నియోజకవర్గం అదృష్టమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతుల సమస్యలపై పోరాడిన ప్రజా నాయకుడు నిమ్మల అన్నారు. రైతులకు సంబంధించిన శాఖను చేపట్టడం అనేక రైతు దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పదవుల నుంచి వచ్చే సదుపాయాలను విస్మరించి సమస్యల పరిష్కారంలో శ్రమించే ప్రజా నేత రామానాయుడు అన్నారు. భవిష్యత్తులో పాలకొల్లు నియోజక వర్గం, ప్రజల ప్రయోజనార్థం ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. నామవరపు రవి, రాచకొండ విశ్వనాథం ప్రస్తుతం అధిక వర్షాల వల్ల రైతుల ఇబ్బందులు, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

# సిసి రోడ్డును ఆక్రమించి ప్లాట్ పామ్ నిర్మించుకుంటున్న నిర్వాసితులు

ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్న ప్రయాణికులు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జులై, 26**
అమలాపురం పట్టణం లో కబ్జా ల కోరల్లో కూరుకుపో తుంది అనడానికి ఇదొక ఉదాహరణ చెప్పొచ్చు. పట్టణం లోని ఈదరపల్లి గణపతి సెంటర్ నుండి హనుమన్ థియేటర్ దాకా వున్న సీసీ రోడ్డును ఎవరిష్టం వచ్చినట్టు వారు రోడ్డు మీద ప్లాట్ఫామ్ కట్టించేస్తున్నారు. అటు వెళ్లే వారికి ఇటు వచ్చే వారికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. స్కూల్ సమయాలలో ఈ రోడ్డు చాలా రద్దీగా ఉంటుంది. ఇదే దారిలో రోజూ కలెక్టర్ వెళుతూ ఉంటారు. ఇదే దారిలో ఇద్దరు వార్డు మెంబర్లు ఇల్లులు ఉన్నాయి. గణపతి థియేటర్ వద్ద నుంచి సత్తెమ్మ తల్లి గుడి దాకా రోడ్డు కి ఇరుపక్కల ఆటోలు, బడ్డీలు, పాత ఇనుప కొట్టు సామాగ్రి రోడ్డు మీదే దర్శనం ఇస్తాయి. ఇదే దారిలో అధికారులు నాయకులు వెళ్తూ ఉన్నా గానీ వారు చూసి చూడలేనట్టు వదిలేస్తున్నారు. ఇవి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారింది అని స్థానికులు అంటున్నారు. దానికి తగ్గట్టు ఇదే రోడ్డు లో ఒక థియేటర్ సైకిల్ స్టాండ్ వారు దౌర్జన్యంగా గ్రామం గోడ పగలగొట్టి ట్రాఫిక్ ను ఇటు మళ్ళించారు. దానివల్ల థియేటర్ లో సినిమా వదిలే టైమ్ కి వచ్చి గణపతి థియేటర్ సెంటర్లో ట్రాఫిక్ జామ్ ఐపోతుంది అని స్థానికులు అంటున్నారు.స్కూల్ కి వెళ్లే పిల్లలకి, ఇటు వెళ్లే మూడు గ్రామాలకు ప్రజలకి ఈ విషయం చాలా ఇబ్బందికరంగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటే బాగుంటుంది అని గ్రామస్తులు కోరుచున్నారు.

# ఇసుక లోడింగ్ ఛార్జ్ 20 రూ, పెంపుకి కమిటీ ఆమోదం



- 3 పేజి తరువాయి
మూడు క్యూలైన్ల ఏర్పాట్లను పోలీసుల పర్య వేక్షణలో నిర్వహిం చేలా చర్య లు చేపట్టాలన్నారు. రద్దీగా ఉన్న ఇసుక స్టాక్ యార్డులలో ఇసుక లావాదేవీల సంబంధించి తొలుత మాన్యువల్ గా రిజిస్టర్లో నమోదు చేసి సాయం త్రం అన్ని వివరాలు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశిం చారు. స్టాక్ యార్డులు వద్ద సిబ్బందిని మూడు షిఫ్టులలో నియమించి పర్యవే క్షణను బలోపేతం చేయాలన్నారు రద్దీగా ఉండే స్టాక్ యార్డుల వద్ద సచి వాలయ సిబ్బంది సేవలను కూడా అవసరాల మేరకు విని యోగిం చుకోవాలన్నారు. ఎప్పటి కప్పుడు బిల్లులు రసీదులు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆన్లైన్ పేమెంట్ వ్యవస్థను నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. కపిలేశ్వరపురం స్టాక్ యార్డులో లోడింగ్ చార్జీలు అదనం గా అవుతున్నందున కమిటీ తో చర్చించి 20 రూపాయలు అద నం గా పెంచడం జరిగిందని ప్రస్తుత ఉచిత ఇసుక విధానం 2024 లో భాగంగా ఒక్క మెట్రిక్ టన్నుకు రూ 245 లు వసూలు చేయడం జరుగుతో%శీ%దని, కానీ కపిలేశ్వరపురం మండ లంలో లోడింగ్ కు అదనంగా రూ 20 లు పెంచి రూ.265 లు వసూలు చేయడానికి కమిటీ ఆమోదం తెలిపిందన్నారు జిల్లా వ్యాప్తంగా అక్రమంగా కాంట్రాక్టర్లు బిల్డర్ల వద్ద పది చోట్ల ఇసుక నిల్వలను ఖనిజా భివృద్ధి సంస్థ గుర్తించడం జరిగిందని వీటి నిర్మాణ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ల, లేదా కాంట్రాక్టర్లు వివరాలు సేకరించి వాటి అను మతులను క్షుణ్ణంగా పరిశీలించి మూడు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పిస్తే తదుపరి కమిటీ తగు చర్యలు గైకొనడం జరుగు తుందన్నారు. మత్స్యకార సొసైటీ లు వద్దనున్న బోట్లు ఇసుక తవ్వ కాలకు అనువుగా ఉన్నవి లేనిది చట్టబద్ధమైన అనుమతులను సంబంధించిన ధ్రువపత్రాలను సామర్థ్యాలను మత్స్యశాఖ అధికారులు పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. వినియోగ దారులకు సరసమైన ధరలకు ఇసుకను అందుబాటులో ఉంచా లని ఇసుక కార్యకలాపాలపై పారదర్శకత ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, ఆర్డీవోలు జి కేశవర్ధన్ రెడ్డి, ఎస్ సుధా సాగర్ జె వి వి సత్యనారాయణ, జిల్లా ఖనిజాభివృద్ధి సంస్థ అధికారి సాయిరాం సింగ్ ,జిల్లా కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ సందీప్ రెడ్డి, గోదావరి ఎడ్వర్డ్స్ ఈ ఈ కే కాశీ విశ్వే శ్వరరావు, డిపిఓ డి రాంబాబు డిటిఓ అశోక్ ప్రతాప్ రావు ఆర్ అండ్ బి ఎస్ ఇ బి రాము ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఇ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఘనత జగన్ దే...

ఏడిబి రోడ్డుపై ప్రయాణం నరకయాతనగా మారింది- ఎమ్మెల్యే



**రంగంపేట, పెన్ పవర్, జులై 26:** ఏడిబి రోడ్డుపై ప్రయాణం నరకయాతనగా మారిందని,ఈ ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్ దేనిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు.శుక్రవారం ఎస్టీ రాజాపురం నుండి రామస్వామి పేట వరకు పూర్తిగా శిథిలమైన ఏడిబి రోడ్డును ఆయన పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 20014,19 సంవత్సరాల మధ్య తెలుగుదేశం పార్టీ హయాంలో ఏడిబి రోడ్డుకు విస్తరణ పనులు ప్రారంభించారన్నారు.కాంట్రాక్టర్ పనులు వేగవంతంగా జరిగాయన్నారు.2019 సంవత్సరం ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చాక పార్టీ పక్షపాతంతో కాంట్రాక్టర్ కు దాదాపు 50 కోట్ల రూపాయలు బకాయి పెట్టడంతో విస్తరణ పనులు నిలిపినట్లు పేర్కొన్నారు.రాష్టంలో ఆర్ అండ్ బి ,రోడ్డు కాంట్రాక్టులదారులకు సుమారు 2500 కోట్లు రూపాయలు వైసిపి బకాయి పెట్టినట్లు ఆయన ఆరోపించారు.ప్రస్తుతం ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏడిబి రోడ్ పనులు పునర్మించడానికి కాంట్రాక్టులకు ప్రస్తుతం 300, 400 కోట్లను విడుదల చేస్తుందని తెలిపారు.అనంతరం ఆర్ అండ్ బి అధికారులకు, కాంట్రాక్టర్లకు పూర్తిగా ధ్వంసమైన ఏడిబి రోడ్డుపై ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్,టీడీపీ మండల అధ్యక్షులు ఎలుగుబంటి సత్తిబాబు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి నీలపాల త్రిమూర్తులు,మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు సాయి రాం,జనసేన పార్టీ మండల అధ్యక్షులు గిరిజాల సత్తిబాబు,నియోజకవర్గం తెలుగురైతు ఉపాధ్యక్షులు మద్దిపూడి సత్తిబాబు,పోతుల వెంకట్రాజు,గుండుబిల్లి ప్రసాద్,ఆర్ అండ్ బి డిఈఈ టి. నిక్కి క్రజ్, ఆర్ అండ్ బి ఏఈఈ సిహెచ్.సాయి కిరణ్ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి ఆదేశం .. సాయిదుర్గ ఏజెన్సీ బేఖాతరు



- 3 పేజి తరువాయి
అయినా సాయిదుర్గా ఏజన్సీ తీరుమారలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే శుక్రవారం 500 మంది విద్యార్థులకుగాను 220 భోజనాలు చేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులందరికీ బ్యాగ్‌లు, పుస్తకాలు, షూస్ అన్నీ సమానంగానే, యూనిఫాంగా ఇవ్వడం జరుగుతున్నప్పుడు ,మిగిలిని పిల్లలు మిడ్డే మీల్స్ ఎందుకు తినడంలేదని రాజకీయనేతలు స్కూల్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు.అయితే వారు పొంతన లేలని సమాధానం ఇవ్వడంతో అసలు విషయం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు బయటపెట్టారు.సాయి దుర్గా ఎంఎంఎస్ ఏజన్సీ వంటలే కారణం అని స్పష్టం చేశారు.అయితే గొల్లపాలెం హైస్కూల్లో వంటలు నిర్వహిస్తున్న సాయిదుర్గా ఏజన్సీ మాత్రం ఎవరైతే మాకేంటీ? ఇక్కడ మేము పెట్టిందే తినాలి.మేము చెప్పేదే వేదం అన్న చందంగా తయారైంది.అయితే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచడంతోపాటు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన పథకంఇది.అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్వాహకులకు ఇచ్చే డబ్బులు చాలక నాణ్యతలో రాజీ పడాల్సి వస్తోంది.ఫలితంగా విద్యార్థులకు అందించే భోజనం నాసిరకంగా మారుతోంది.అయితే విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన రైస్,గుడ్లు నాణ్యమైనవి అందిస్తే బాగుంటుందని కమిటీ నాయకులు కోరుతున్నారు.ఇదీలా ఉంటే సాయిదుర్గా ఏజన్సీ భోజనలతో గొల్లపాలెం హైస్కూల్‌కి వచ్చే విద్యార్థుల సంఖ్య పడిపోయే ప్రమాదం ఉందని ,ఉపాధ్యాయుల్లో ఆందోళన మొదలైంది. స్కూల్ స్ట్రెంగ్త్ తగ్గితే సెంటర్ ఎత్తేసే పరిస్థితి వస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో సాయిదుర్గా ఏజన్సీ సమస్యతో వెంకిపెల్లి సుబ్బు చావుకి వచ్చినట్లుందని ఉపాధ్యాయుల్లో ఆందోళన మొదలైంది.ఏజన్సీ మార్పు తో విద్యార్థల సమస్యలు ముడిపడిఉన్నాయన్నదే అందిరి నోట వచ్చే మాట.

# చంద్రబాబును కలిసిన నులుకుర్తి

**కాకినాడ.పెన్ పవర్ జులై 26 :** ముఖ్యమంత్రి చంద్రబాబును కాకినాడ రూరల్ మాజీ జెడ్పీటీసీ ఎన్నికల కన్వీనర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పార్టీ పరిస్థితులు ,పార్టీ బలోపేతం చేయడానికి తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రికి వివరించారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి త్వరలో జరిగే నామినేటెడ్ పోస్టులు భర్తీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ తాను ఎన్నికలలో జనసేన, టీడీపీ పార్టీల కూటమికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం కాకినాడ రూరల్, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ప్రచారం చేసి గెలుపునకు ఎంతో సహకరించానని,అలాగే తాను పార్టీ నాయకుడిగా కూటమిని గెలిపించాలని అలాగే బీసీ సామాజిక వర్గానికి చెందిన వాడిగా తమ సామాజిక వర్గ ప్రజలు అందర్నీ అవినీతి వైసీపీకు ఓటు వేయవద్దంటూ ప్రచారం చేశానన్నారు.ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు ఆ నియోజకవర్గాల్లో తాను చేసిన కార్యక్రమాలకు, ప్రచారాలకు సంబంధించి వీడియోలను,పేపర్ క్లిప్పింగ్ లను చంద్రబాబుకు ఒక పుస్తక రూపంలో అందించారు.



## ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే సహించేది లేదు

- అక్రమ ఇసుక రవాణా పై స్పందించిన ఎమ్మెల్యే బాలరాజు

**కుక్కునూరు,పెన్ పవర్,జులై 26 :**పోలవరం నియోజకవర్గం లో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నెల కుక్కునూరులో మూడు లారీలు పరిమితికి మించి లోడ్ తో ఉన్న వాటిని టాస్క్ ఫోర్సు బృందం పట్టుకోవటం రాష్ట్రం మొత్తం సంచలనంగా మారటంతో స్థానిక ఎమ్మెల్యే స్పందించారు.పోలవరం జనసేన కార్యాలయం కేంద్రంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు.పేదల కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన ఉచిత పథకం చక్కగా అమలు జరిగేటట్టు చర్యలు తీసుకుంటున్నారు.ఇసుక అక్రమ రవాణాపై సంబంధిత అధికారులతో మాట్లాడి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేటటువంటి కార్యక్రమాలు చేసేవారు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు. అదేవిదంగా ఇసుక అక్రమ రవాణా ఎవరు చేస్తున్నారో తెలుసుకుని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించటం జరిగిందని ప్రకటన లో తెలిపారు.ఇసుక అక్రమం గురించి ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి అదేవిధంగా డీపీవో తో చర్చించి, అక్రమార్కుల్ని ఊపేక్షించవద్దని కోరటం జరిగిందని ప్రకటన ద్వారా పేర్కొన్నారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అక్రమ ఇసుక గురించి ప్రకటన ఇవ్వడంతో కుక్కునూరు మండల ప్రజలు ఎమ్మెల్యే బాలరాజును అభినందిస్తున్నారు.వరదల్లో నేనున్నానంటూ ఆంధ్రా తెలంగాణ అనే భేదం లేకుండా సహాయం చేసి ప్రజల నుంచి ప్రశంశలు అందుకున్నారు. అక్రమాలపై వెంటనే స్పందిస్తుంటే చిర్రి బాలరాజు గ్రాఫ్ మరింత పెరుగుతుంది. ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న అక్రమ ఇసుకాసురులను గుర్తించి చర్యలు తీసుకుంటే ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గ్రాఫ్ మరింత పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ప్రస్తుతం హాట్ టాఫిక్ గా ఉంది.

## గ్యాస్ లిక్విడ్ క్రోమోటోగ్రఫీ మెషిన్ సరఫరాకు టెండర్ ఆహ్వానం: జేసీ సి.వి.ప్రవీణ్ ఆదిత్య



**పోదూరు, పెన్ పవర్, జూలై - 26:**తాడేపల్లిగూడెం పురుగు మందుల ప్రయోగశాలకు కావలసిన గ్యాస్ లిక్విడ్ క్రోమోటోగ్రఫీ మెషిన్ సరఫరా చేయుటకు స్వల్పకాలిక టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ లిక్విడ్ క్రోమోటోగ్రఫీ మెషిన్, దాని సాఫ్ట్ వేర్ తో కూడిన కంప్యూటర్ సరఫరా చేయుటకు ఆసక్తి గల ఉత్పత్తిదారులు, అధీకృత డీలర్లకు టెండరులో పాల్గొనవచ్చునని అన్నారు. జూలై 4న ప్రకటన జారీ చేయడం జరిగినదని, కానీ ఇచ్చిన గడువు జూలై 16 లోపు టెండర్లు రాన్నందున తిరిగి మరలా 3 వారాలు గడువు పెంచి ఆగస్టు 6వ తేదీ వరకు గడువును పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఇ.యం.డి మొత్తం రూ.2 లక్షలు ఆగష్టు 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపుగా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా బ్యాంకు చెక్ ను సమర్పించాలన్నారు. అదే రోజు సాయంత్రం 03:00 గంటలకు టెండర్లు తెరవబడతాయని, టెండరు డాక్యుమెంట్లను భీమవరం కలెక్టరేట్ కాంపౌండ్ లోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సిఉందన్నారు. టెండరు పొందిన నెల రోజుల లోపున మెషీన్ సరఫరా చేయవలసిన ఉంటుందన్నారు. టెండరు షెడ్యూలు, సాంకేతిక అవసరాలు, ఇతర సమాచారంకు తాడేపల్లిగూడెం పురుగు మందుల పరీక్ష లాబొరేటరి సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయం నుండి ఆగస్టు 5వ తేదీ వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 గంటల మధ్య పొందవచ్చునని, ఏదైనా సందేహ నివృత్తికి 8331056658 నెంబర్ కు సంప్రదించాలని జేసీ తెలిపారు.

## ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం.

- ఆలమూరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల వ్యాఖ్య



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 26:**ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల లభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆలమూరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గుణ్ణం వీర్రాజు, గన్ని విష్ణు, గారపాటి త్రిమూర్తులు వ్యాఖ్యానించారు. శుక్రవారం జూనియర్ కళాశాలలో ప్రభుత్వం నుంచి వచ్చిన ఉచిత నోటు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల ఫీజులను చారిటబుల్ ట్రస్ట్ చెల్లిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలో చేర్చాలని వారు కోరారు. విద్యార్థులు ప్రభుత్వం, చారిటబుల్ ట్రస్ట్ కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణ,అధ్యాపకులు సాంబశివమూర్తి, అరుణ కుమార్, గోవింద్,రఘు,సత్యనారాయణ, వేదమూర్తి, లలితాకామేశ్వరి, అరుణకుమారి, మాధురి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు.



**ఆలమూరు పెన్ పవర్, జూలై 26:** ఆలమూరు గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వారందరికీ శ్రీ సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ ముల్లారావు శుక్రవారం రెయిన్ కోట్లు అందించారు. ఎండనక వాననక గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా ముల్లారావు వ్యాఖ్యానించారు కార్యక్రమంలో సర్పంచ్ నాతి లావణ్యకుమార్ రాజా, పంచాయతీ సెక్రెటరీ సంజీవరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశం

- రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26 :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం జగ్గంపేట మండలం రామవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందించే ప్రతీ పథకాన్ని సద్వినియోగపరుచుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి విద్య, క్రీడల్లో ప్రతిభ రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొడ్డ శ్రీను, మండపాక వెంకటాచలం, మండపాక పాపారావు, మొగిలి గంగాధర్, మణికంఠ, వెంకటేశులు, అడబాల పకీరి, మన్యం దొరబాబు, చనిపోయిన నూకరాజు, అడపా రాంబాబు, గుర్రాల వెంకటరమణ, మరుకుర్తి గంగాధర్, గుర్రం భద్రం, దండు తిరుపతిరావు, నీలం నాగులు, జనసేన వేణు, అడపా రాంబాబు, బొల్లి నాగేశ్వరరావు, అడప చక్కర్రావ్, చేదులూరి పెద్దకాపు, గౌరోజు చక్రధర్, గౌరసాని సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఫ్రైడే డ్రై డే సందర్భంగా ఏఎన్ఎం, ఆశా వర్కర్లు జగ్గంపేట గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీరు తాగాలని తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సచివాలయం 1 ఏఎన్ఎం ఎ. వరలక్ష్మి, ఆశా వర్కర్లు ఎం.రామలక్ష్మి, ఎస్.సత్యవతి, టి.సత్యవతి, కె.ప్రమీల, డి.రత్నం, ఎం.రమణ, కె.లక్ష్మి, టి ఎస్తేరురాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించి, పని దినాలు పెంచాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డిమాండ్



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పాత బకాయిలు చెల్లించి, పని దినాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కడితి సతీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జగ్గంపేటలోని ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి పనిని పరిశీలించడం జరిగింది. ఆ ప్రదేశంలో కూలీలకు మంచినీరు, వైద్య సదుపాయం కల్పించకుండా పనులు చేయిస్తుండడం గుర్తించామన్నారు . గత ప్రభుత్వం లో ఉపాధి కూలీలకు పని దినాలు పెంచాలని పలుమార్లు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు విన్నవించుకున్న గాని ఫలితం లేకపోగా ఉపాధి కూలీలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పొత్తులో భాగంగా అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు గత నాలుగు వారాల బకాయిలు చెల్లించి, 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకి 300 రూపాయల కనీస వేతనం చెల్లించాలని సతీష్ డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ






**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26 :** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎస్సీ కాలనీలోని ఎం పి ఎస్ స్కూల్లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిదేశించి మాట్లాడుతూ మంచి ఉన్నత చదువుల తో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మోహన రావు, జ్యోతుల సత్యమూర్తి, పంతం సత్యనారాయణ, పంతం తమ్మి రాజు (బాబు) జ్యోతుల వీరభద్రరావు, దొడ్డిపట్ల బుజ్జి, కోనేటి వెంకటేశ్వరరావు, కేశినేడి అప్పారావు, జ్యోతుల చక్ర రావు, అడప నానాజీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాట్రావులపల్లి గ్రామ హైస్కూల్ లో విద్యార్థులకు సర్పంచ్ పిట్టా సుగుణరావు, మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య, టిడిపి నాయకులు ముసిరెడ్డి నాగేశ్వరరావు, ఏలేటి బాబి, బిక్కిన బాబి తదితరుల చేతుల మీదుగా స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు.

# ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు......



జాయింట్ కలెక్టర్



**ఎటపాక, పెన్ పవర్ , జులై 26 :**వరద ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ ప్రత్యేక మెడికల్ క్యాంపులు, పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎటపాక మురుమూరు, నందిగామ, గౌరీ దేవి పేట ముంపు గ్రామాలలో వరద సహాయక చర్యలపై జాయింట్ కలెక్టర్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ వరద ముంపు గ్రామాలలో ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వైద్య పరీక్షలు చేసి ఆయా వ్యాధులకు ఉచిత మందులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మురుమూరు నుండి నందిగామ మధ్యలో రోడ్డు వరదలకు గురైన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. మా గ్రామంలో చిన్న చిన్న సమస్యలు పరిష్కరించాలని బాధితులు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ముంపు బాధితులకు నిత్యవసర వస్తువులు అదేవిధంగా బియ్యం కాయగూరలు తదితర సామాగ్రి అందినది లేనిది ఆయన అడిగి తెలుసుకున్నారు. వరద సహాయక చర్యల గురించి ఏమైనా సమస్యలు ఉన్న ఎడల కంట్రోల్ రూమ్ కు తెలియపరచాలని ఆయన తెలిపారు. వరదలు ఉన్నంతకాలం ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంటా తాసిల్దార్ శేఖర్, ఎంపీడీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నాం: సర్పంచి సువర్ణ రాజు

పైప్ లైన్ లీక్ మరమ్మతులు పరిశీలిస్తున్న సర్పంచి



**పోదూరు, పెన్ పవర్, జూలై-26:** పోదూరు గ్రామ ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని సర్పంచి శెట్టిబత్తుల సువర్ణ రాజు అన్నారు పోదూరు శివారు అంబటివానిచెరువు వద్ద పైప్ లైన్ లీక్ మరమ్మతు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు సరఫరాకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. సుమారు 16 గంటలు క్లోర్నేషన్ చేసిన ప్లాంట్ వాటర్ అందిస్తున్నామని పోదూరు గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తాగునీరు తీసుకెళ్లే విధంగా ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద మూడు ట్యాప్ లు అమర్చి శుద్ధ జలాలను అందిస్తున్నామన్నారు. లీకులు ద్వారా అపరిశుభ్రం నీరు ప్రజలకు సరఫరా కాకుండా ఎప్పటికప్పుడు లీకులకు మరమ్మత్తులు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది నారాయణమూర్తి, సిబ్బంది సచివాలయ ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే శిరీష ఆదేశాల మేరకు నెల్లిపాక లో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ.....



**ఎటపాక , పెన్ పవర్ , జూలై 26 :**అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఇటీవల వరదలకు ముంపున గురైన ఇటుకల బట్టిలా కుటుంబాల వారికి ప్రభుత్వం తరఫున రంప చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి, భాస్కర్ , ఆదేశాల మేరకు నిత్యవసరకులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వరద బాధితులు మాట్లాడుతూ ఇక్కడ మాకు రేషన్ కార్డు లేకపోయినా మమ్మల్ని పట్టించుకోని నిత్యవసర సభ్యులు అందించిన తెలుగుదేశం ప్రభుత్వానికి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులకు కి కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వర రావు, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలూరు వెంకన్న ,వార్డు మెంబర్ వుకే శంకర్ నెల్లిపాక విఆర్వో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికను రక్షిద్దాం బాలికను చదివిద్దాం



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26 :** మండలంలోని గొల్లలగుంట గ్రామంలో శుక్రవారం మిషన్ శక్తి లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పూర్ణిమ ఆధ్వర్యంలో బాలికను రక్షిద్దాం – బాలికను చదివిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. మహిళల స్థితి గతులను బలోపేతం చేసేందుకు, మహిళలు మరియు బాలలయొక్క రక్షణ, భద్రత మరియు సాధికారత మిషన్ శక్తి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అమ్మాజీ, గ్రామ పెద్దలు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, అంగన్వాడీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, బాలికలు, బాలలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి వైద్యారోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి.

- జిల్లా టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక అధికారి వీరబాబు వెల్లడి.

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 26:** గ్రామీణ స్థాయిలో వైద్యారోగ్య సిబ్బంది అందిస్తున్న సేవలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి ఖచ్చితత్వమైన సమాచారాన్ని సేకరించి మరింత మెరుగ్గా నాణ్యమైన సేవలను అందించేందుకు గత ఏడాది ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ (డీటీఎఫ్) విభాగం విశేష సేవలను అందిస్తుందని జిల్లా వైద్యారోగ్యశాఖ టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక అధికారి కె.వీరబాబు అన్నారు. మండలంలోని సంధిపూడిలో ఆయుష్మాన్ భారత మందిర్‌లో శుక్రవారం ఆకస్మిక తనిఖీ జరిగింది. జిల్లా టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక అధికారి కె.వీరబాబు ఆధ్వర్యంలో అధికారుల బృందం శనివారం విచ్చేసి రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీసారు. చిన్నారులకు సకాలానికి అందించవలసిన టీకాలు, గర్భిణులు, బాలింతలలో రక్త హీనత నివారణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆబృందం వైద్యారోగ్య సిబ్బంది అందిస్తున్న సేవలను గ్రామస్తులను అడిగి సంతృప్తిని వ్యక్తం చేశారు. వైద్యారోగ్యశాఖ పేద ప్రజల అరోగ్య రక్షణకు అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టడంతో పాటు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సీజనల్ అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నందున క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ




ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సాయికిషోర్‌కు టాస్క్‌ఫోర్స్ బృందం సూచించింది. సూపర్‌వైజర్లు పి,ఉమ,ఎం.శ్రీనివాసరావు, ఎంఎల్‌హెచ్‌పీలు వి.సువర్చల, ఆర్.భాను ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ ఆర్.నాగేశ్వరరావు, ఎంపీహెచ్‌ఎస్‌లు కె.విజయలక్ష్మి, కె,వెంకాయమ్మ, సీహెచ్ ఉమా మహేశ్వరి, డీపీహెచ్‌ఎన్‌ఓ పిబిఎల్,కుమారి, డేటా మేనేజర్ ఎస్‌టీపి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాక లో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ.....



**ఎటపాక , పెన్ పవర్ , జూలై 26 :** ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఇటీవల వరదలకు ముంపున గురైన ఇటుకల బట్టిలా కుటుంబాల వారికి ప్రభుత్వం తరఫున రంప చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, భాస్కర్ , ఆధ్వర్యంలో నిత్యవసరకులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వరద బాధితులు మాట్లాడుతూ ఇక్కడ మాకు రేషన్ కార్డు లేకపోయినా మమ్మల్ని పట్టించుకోని నిత్యవసర సభ్యులు అందించిన తెలుగుదేశం ప్రభుత్వానికి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులకు కి కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వర రావు, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలూరు వెంకన్న ,వార్డు మెంబర్ వుకే శంకర్ నెల్లిపాక విఆర్వో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలి : గుడాల గోపి

- కనకాయలంక, పెదలంక ప్రాంతాలను పరిశీలించిన గోపి



**పోడూరు, పెన్ పవర్, జులై -26 :** యలమంచిలి మండలం వరద ముంపు బాధితులను వెంటనే ఆదుకోవాలని వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు( గోపి )అధికారులను కోరారు. యలమంచిలి మండలంలో కనకాయలంక, పెదలంక తదితర ప్రాంతాలను స్థానిక వైసీపీ నాయకులతో కలిసి శుక్రవారం ఆయన పర్యటించారు. వరద బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు ఎటువంటి ప్రభుత్వ సహాయం అందలేదని తమ ఇబ్బందులను కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక తహసిల్దార్ తో ఫోన్ లో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదని వరద బాధితులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు వెంటనే వారికి అందించాల్సిన సాయం అందించాలని పశుగ్రాసం, పాలు తదితర సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో %ణజమీా% మాజీ చెర్మన్ యడ్ల తాతాజీ గారు, వైస్ %వీ్రా% గొల్లపల్లి శ్రీనివాస్,కొల్లు శ్రీనివాస్, దేవళ్ల శ్రీనివాస్, కె. కరుణకుమార్, ఉచ్చుల శిల్ప రాజు, %చీ% సురేష్, రాంబాబు, కొల్లు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ గ్రామ దేవతకు గోరింటాకు



**కరప, పెన్ పవర్, జూలై 26:** మండలం వేములవాడ గ్రామదేవత ముసాలమ్మతల్లికి శుక్రవారం ఆలయ ధర్మకర్త పుణ్యమంతుల అప్పారావు, సూర్యవతి దంపతుల ఆధ్వర్యంలో గ్రామమహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారికి గోరింటాకు పెట్టారు. హిందూ సంప్రదాయాన్ని అనుసరించి గోరింటాకును నూరి, ఊరేగింపుగా గ్రామదేవత ఆలయానికెళ్లారు. ముత్తయిదవలు అమ్మవారికి గోరింటాకు పెట్టి, తర్వాత మహిళలందరూ ఆలయప్రాంగణంలో కూర్చుని గోరింటాకుని పెట్టుకుని సందడి చేశారు. ఆషాఢమాసంలో అమ్మవారికి గోరింటాకు పెట్టి, మహిళలు తమచేతులకు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# పారిశుధ్యపనులు, తాగునీరు సరఫరా సక్రమంగా చేయాలి

**కరప, పెన్ పవర్, జూలై 26:** గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందిలేకుండా పారిశుధ్య పనులు, రక్షిత మంచినీరు సరఫరా సక్రమంగా చేయాలని ఎంపీడీఓ కె.అప్పారావు సూచించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం వివిధశాఖల అధికారులు, గ్రామకార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో ఆయన సమీక్ష జరిపి, చేయాల్సిన విధివిధానాలపై సూచనలిచ్చారు. వచ్చేనెల ఒకటవ తేదీన పింఛన్ల పంపిణీ నూరుశాతం పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చేనెల 8వ తేదీన కాకినాడరూరల్ పరిషత్ కార్యాలయంలో జరిగే దివ్యాంగుల శిబిరం గురించి విస్తృతంగా ప్రచారం, అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. మంచినీటి పైపులనుంచి బురదనీరు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని, క్లోరినేషన్ చేసినతర్వాతనే మంచినీరు సరఫరా చేయాలన్నారు. ఉపాధిహామీపథకంలో 22 పనులకు రూ 140 లక్షలు మంజూరయ్యాయని, వీటికి సంబంధించి అంచనాలు రూపొందించాలన్నారు. గృహనిర్మాణాలు వేగవంతం చేసి, 90 రోజుల మస్తర్ వేయాలని ఎంపీడీఓ అప్పారావు సూచనలిచ్చారు. ఈఓపీ ఆర్డీ బీఏ సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, పంచాయతీరాజ్ ఏఈఈలు వీవీఎస్ వర్ధన్. ఎస్.రాంబాబు, శైలజ, ఏపీఓ జీవీ రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు కళాకారుల సంఘ వార్షికోత్సవం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 26:** రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 44వ వార్షికోత్సవం స్థానిక ఓవర్ బ్రిడ్జి దిగువన ఉన్న భ్రమరాంబిక మల్లికార్జున విశ్వబ్రాహ్మణ సంఘం కళ్యాణ మండపంలో శనివారం నిర్వహిస్తున్నట్టు అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారి తగరంపూడి మురళీకృష్ణ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు నంది బొమ్మ విఘ్నేశ్వర స్వామి ఆలయం నుంచి మేళతాళాలతో, కోలాట భజనలతో, నటరాజ స్వామి విగ్రహంతో ఊరేగింపుగా కళ్యాణ మండపానికి చేరుకుంటారు. అనంతరం వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఏకపాత్రాభినయాలు, సంకీర్తనలు, బుర్రకథ, నాటక దృశ్యాలు, సినీ సంగీత విభావరి తదితర కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాత్రి సభాకార్యక్రమం నిర్వహిస్తారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**గంగవరం, పెన్ పవర్, జూలై 26:** వర్షాకాలం ప్రారంభం అయింది కాబట్టి ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్థానిక గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భావన, పిడత మామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి రతన్ మండల ప్రజలను కోరారు. వీధులలో నిలువ నీటిని ఉంచుకోకూడదు అనిఅన్నారు.నీరు నిలువ చేసుకుంటే దోమలు గుడ్లు పెట్టకుండా ఉండేలాగా మూతలు పెట్టి మూసుకోవాలి అని, ఇంటి చుట్టూ ప్రక్కల ఎక్కడ కొబ్బరి చిప్పలు, కాళీ సీసాలు ఎక్కడ నీళ్లుఉండకుండా చూసుకోవాలి వాటి వల్ల డెంగ్యు మలేరియా వచ్చే అవకాశాలు ఉన్నాయఅన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ దోమల తెరలను వాడాలి అని కోరారు . ఈ వర్ష కాలం లో మంచి నీటిని వేడి చేసుకొని తాగాలి లేకపోతే టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తున్నారని జ్వరాలు దగ్గు జలుబు ఏమైనా ఇబ్బంది ఉంటె మీ దగ్గర్లోని ఆశా వర్కర్ దగ్గర కు వెళ్లాలని, లేదా గవర్నెంట్ డాక్టర్స్ దగ్గరకు వెళ్లాలని ఆమె కోరారు . చాలా మంది ఈ జ్వరాలు వచ్చినప్పుడు ఆసుపత్రులకు వెళ్లకుండా సొంతంగా వైదం చేసుకుంటూ చెక్క మందులు వేసుకుంటున్నారని దాని వలన సీరియస్ కండిషన్ లో మా దగ్గరికి వచ్చిన పెద్ద హాస్పిటలాస్ కు పంపించడం జరుగుతుంది . విష జ్వరాలు మలేరియా డెంగ్యు జ్వరాలు ఎక్కువ అయ్యి ప్రాణాలు పోయే అవకాశాలు ఉన్నవి కాబట్టి చెక్క మందులు మీద ఆధార పడకుండా డాక్టర్స్ ని మొదటి దశలోనే కలిసి మెరుగైన వైద్యాన్ని తీసుకోవాల్సిందిగా ఆమె సూచించారు . మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటది కాబట్టి ప్రజలు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి ఆమె కోరారు.

# కార్గిల్ వీరుల త్యాగాలు మరువలేనివి




**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 26 :** కార్గిల్ వీరుల త్యాగాలు మరువలేనివని బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు పేర్కొన్నారు. కార్గిల్‌లో వీరులు త్యాగాలను గుర్తుచేసుకుంటూ పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక తాళ్లూరు వారి సత్రంలో శుక్రవారం కార్గిల్ దివస్ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు అల్లు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మే 5, 1999న పాకిస్తాన్ చొరబాటు తర్వాత, మే నుంచి జూలై వరకు కార్గిల్ పర్వత శ్రేణులలో భారతదేశం పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగిందని, దాదాపు 84 రోజుల పాటు యుద్ధం జరుగగా, జులై 26, 1999న భారతదేశం విజయం సాధించిందన్నారు. అప్పటి నుంచి ఈ రోజును కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని, భారత సైనికుల త్యాగం, ధైర్యాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జులై 26న కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా కార్గిల్‌లో వీరులు త్యాగాలను గుర్తుచేసుకుంటూ కాగడాలతో భారీ ర్యాలీ నిర్వహించి భారతమాతకు జేజేలు పలుకుతూ యువతలో దేశభక్తిని రగిలించేలా జాతీయ జెండాను చేతపట్టి నినాదాలు చేశారు. అనంతరం మాజీ సైనికులను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గా మోహనరావు, బీజేపీ పెద్దాపురం నియోజకవర్గ కోకన్వీనర్ చెరుకూరి రవికృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదిరెడ్డి రవికిరణ్, బిక్కిన విశ్వేశ్వరరావు, తుమ్మల పద్మజ, యువమోర్చా కాకినాడ జిల్లా అధ్యక్షుడు చిట్రా పాపారావు, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజా సూరిబాబు రాజు, జనసేన పార్టీ పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు, బీజేపీ పెద్దాపురం నాయకులు చీకట్ల నాగేశ్వరరావు, పొన్నూరు మణికంఠ, కేదారిశెట్టి శివ, సర్వసిద్ధి సతీష్, సామర్లకోట రూరల్ అధ్యక్షుడు తలాటం గంగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించాలి -ఎంపీపీ కృష్ణారెడ్డి.



**గంగవరం ,పెన్ పవర్, జూలై 26:**

కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి కోరారు.

మర్రిపాలెం గ్రామంలో సచివాలయ కార్యదర్శి శివ గణేష్ చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వీధులలోను, ఇళ్ల ప్రక్కల నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు అంగన్వాడీ కార్యకర్త, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నేడు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణ తేజ పర్యటన



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26 :** పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ మైలవరపు కృష్ణ తేజ ఐఏఎస్ శనివారం జగ్గంపేట నియోజకవర్గం లో పర్యటించనున్నారు. శనివారం మధ్యాహ్నం 1:00కు గండేపల్లి మండలం ఎన్టిరాజాపురంలో పర్యటించి అక్కడి నుంచి జగ్గంపేట గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామంలో పర్యటించి అక్కడ నుంచి పెద్దాపురం నియోజవర్గానికి వెళ్ళనున్నారు. ఐఏఎస్ పర్యటనతో రెండు మండలాల్లోని అధికారులు అప్రమత్తమయ్యారు.

# జాతీయ సమైక్యత భావాలు పెంపొందించుకోవాలి

- జాతీయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, జూలై 26 :** విద్యార్థి దశలోనే జాతీయ సమైక్యత, దేశ భక్తి భావాలు పెంపొందించడానికి ప్రతీ ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలు, దేశభక్తి గేయాలు ఎంతగానో దోహదపడతాయని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ పేర్కొన్నారు. శిక్షా సప్తాహ్ నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా సామర్లకోట పట్టణ పరిధిలోని స్థానిక అయోధ్యరామపురంలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మన సంస్కృతీ సాంప్రదాయాలు, జాతీయ సమగ్రతపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిలే సుర్ మేరా తుంహారా అనే దేశ భక్తి గీతాన్ని ఐఎఫ్ పి లో ద్వారా విద్యార్థులచే తిలకింపచేసి, ఆ గీతం ప్రభోదించే భిన్నత్వంలో ఏకత్వం, దేశభక్తి వివిధ ప్రాంతాల నేపథ్యం గురించి సాయిరామకృష్ణ వివరించారు. అనంతరం జాతీయ నాయకుల మాస్క్ లతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ టీచర్లు పి. బ్రహ్మానందం, జి. బాలశైలజ, భద్ర, శేషారత్నం, వి. రాజు, జి. గోవిందు, కె.వి.వి. సత్యనారాయణ, కె. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**పెద్దాపురం/సామర్లకోట, పెన్ పవర్, జూలై 26 :** మారుతున్న సాంకేతిక యుగంలో విద్యార్థి దశలోనే డిజిటల్ టెక్నాలజీని అవగాహన చేసుకుంటూ సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ పేర్కొన్నారు. సామర్లకోట పట్టణ పరిధిలోని స్థానిక అయోధ్యరామపురంలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కిల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.పీలు, టాబ్ ల ద్వారా టెక్నాలజీని ఉపయోగించే మెళకువలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు కె.వి.వి. సత్యనారాయణ, జి. గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో సైనికుల త్యాగం అజరామరం



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 26 :** దేశ రక్షణలో మాజీ సైనికులు, అమర సైనికుల త్యాగం అజరామరమని, ప్రతీ ఒక్కరూ దేశభక్తిని చాటుతూ భవిష్యత్ తరాలకు మరింత విజయవంతంగా ముందుకు వెళ్లేలా అందించాలని పలువురు పేర్కొన్నారు. కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను పురస్కరించుకుని పెద్దాపురం పట్టణంలో మాజీ సైనికుడు డాక్టర్ గుమ్మెళ్ళ పట్టాభి రామశేఖర్ ను శుక్రవారం బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత సైనికుల త్యాగం, ధైర్యాన్ని స్మరించుకుంటూ ప్రతీ సంవత్సరం జులై 26న కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. సైనికుల విజయోత్సవాలను ఆస్వాదిస్తూ యుద్ధంలో పాల్గొన్న సైనికులను గౌరవించుకోవడం మన విధి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గా మోహనరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదిరెడ్డి రవికిరణ్, బిక్కిన విశ్వేశ్వరరావు, తుమ్మల పద్మజ, యువమోర్చా కాకినాడ జిల్లా అధ్యక్షుడు చిట్రా పాపారావు, బీజేపీ పెద్దాపురం నియోజకవర్గ కోకన్వీనర్, పట్టణ అధ్యక్షుడు చెరుకూరి రవికృష్ణ, అల్లు ప్రసాద్, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజా సూరిబాబు రాజు, జనసేన పార్టీ పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో సభ్యత్వాలు నమోదు




**పెనుమంట్ర,పెన్ పవర్, జూలై 26:**జనసేన పార్టీ క్రియశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చిట్టూరి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వల్లూరు గ్రామం లో జనసేన సభ్యత్వ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జనసేన సిద్ధాంతాలు, జనసేన సభ్యత్వాలు వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆచంట మండలం అధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ యర్రగొప్పుల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు తోట తాతాజీ, వల్లూరు గ్రామ అధ్యక్షులు కడిమి ఉమామహేశ్వరస్వామి, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మన శేఖర్, కొడమంచిలి గ్రామ అధ్యక్షులు, మండల కార్యదర్శిలు పంపన శ్రీను, కాపవరపు రామకృష్ణ, తోట సాయిబాబా, సభ్యత్వ వాలంటీర్ లు అడబాల అజయ్, ఏడిద తేజా విఘ్నేశ, కట్టుంగ వెంకటముత్యం, ఏడిద బాలు పంపన సాయి, కట్టుంగ హేమంత్, రుద్రరాజు రాముంరాజు, ఇర్రింకి శ్రీనివాస్, సాయి, మొదలగువారు పాల్గొన్నారు.

# వన్ స్టాప్ సెంటర్



**రంగంపేట, పెన్ పవర్, జులై 26:**వన్ స్టాప్ సెంటర్ సెంటర్ పై విద్యార్థినిలకు అవగాహన కల్పించిన కేస్ వర్కర్ ఉప్పలపాటి వీర అనంత దుర్గాదేవి అన్నారు. శుక్రవారం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారథి అధ్యక్షతన వన్ స్టాప్ సెంటర్ తరపున మహిళలు సామాజికంగా ఎదుర్కొనే ఇబ్బందులు గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు చదువుకోవడం ద్వారా రక్షణ పొందే విధానాన్ని తెలుసుకోవచ్చని అందుకు ప్రతి ఒక్కరు బాగా చదవాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు,లైంగిక వేధింపులుఎలా జరుగుతున్నాయో అనే విషయాలు బాలికలకు వివరించి తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిషేధ చట్టం, మొబైల్ ఫోన్ ఎలా ఉపయోగించాలో ఉదాహరణలతో వివరించారు. ఇటువంటి ఇబ్బందులు ఎదురైనప్పుడు మా వన్ స్టాప్ సెంటర్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కె.వరలక్ష్మి,వి. రమ్య సుధా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్పెషల్ సానిటేషన్ పై గ్రామ సభలు

**వై రామవరం,పెన్ పవర్, జూలై 26:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ సానిటేషన్ కార్యక్రమంపై శుక్రవారం గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే బాపన దొర తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో ఉన్న సచివాలయాలలో ఉన్న సిబ్బంది,గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, మెడికల్ సిబ్బంది, అంగన్వాడీ, డ్వాక్రా, వివో ఏలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. దోమల నివారణకు ఏంటి లార్వాలను స్ప్రే చేయడం జరిగిందని తెలిపారు. శానిటేషన్ కోసం బ్లీచింగ్ చల్లించడం జరిగింది అని తెలిపారు. గ్రామస్తులందరూ ఈ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు.



## గ్రామదేవత శ్రీ రూపులమ్మ అమ్మవారికి సారె సమర్పించిన భక్తులు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 26:** ఆషాడ మాసం సందర్భంగా ఏలేశ్వరం గ్రామ దేవత ఇలవేల్పు శ్రీ రూపులమ్మ అమ్మవారి కి శుక్రవారం భక్తులు సారె సమర్పించారు. మండల విశ్వాహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి, దుర్గా వాహిని సభ్యులు సహకారంతో 108 పిండి వంటలు, పసుపు కుంకుమ చీర సారె అమ్మవారికి సమర్పించారు. తొలుత అలమండ దుర్గాప్రసాద్ ఇంటి వద్ద నుండి బోనాలు ఎత్తుకున్న మహిళలు బాలాజీ చౌక్ మీదుగా ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి సారె ను సమర్పించారు. అనంతరం వివిధ భక్తి భజన సంఘాలు పాల్గొని పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, బిజెపి ఎగ్జిక్యూట్ నెంబర్ గట్టెంవెంకటరమణ రాతికింద వెంకటకృష్ణా రావు, గ ఆర్యవైశ్య సంఘం పట్టణ నాయకుడు గొల్లపూడి సత్యనారాయణ, మాతృ శక్తి అధ్యక్షురాలు మల్లేశ్వరి, దుర్గావాహి అధ్యక్షులు ఎం ఎం.ఎస్. కుమారి, కార్యదర్శులు ఇందిర, దేవీ,పి. లలిత, రమాదేవి, సుభాషిణి, జి.మహాలక్ష్మి, ఆర్, కృష్ణారావు, తూమురోతు గుర్రయ్య, సత్యనారాయణ, వెంకట రమణ, ఎస్. రమ్మన్న, శారదా, స్వరాజ్యలక్ష్మి, సూర్య కుమారి, లక్ష్మి కుమారి, విహెచ్పి, ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత: పలివెల






**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 26:** మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని టిడిపి సీనియర్ నాయకుడు పలివెల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత వారోత్సవాల్లో భాగంగా మండల పరిధి సిరాయవరం గ్రామంలో శుక్రవారం వీధులను, ఇంటి పరిసరాలను శుభ్రపరిచారు. అలాగే గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకును శుభ్రపరిచారు. అనంతరం టిడిపి నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని,పరిసరాల పరిశుభ్రతలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్షిక బడ్జెట్ పై మహిళా మోర్చా హర్షాతిరేకాలు.



**అమలాపురం టౌన్, పెన్ పవర్, జూలై 26:**మూడవ సారి ప్రధాన మంత్రి అయినందుకు మహిళా మోర్చా తరుపున అభినందనలు తెలియజేసుకుంటున్నామని బిజెపి మహిళా మోర్చా పత్రికా మూలంగా తెలియజేశారు. 24'25 వార్షిక ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మహిళ లకు పెద్ద పీట వేసినందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ధన్యవాదములు తెలియజేసుకుంటానమని బిజెపి మహిళా మోర్చా నాయకురాలు తెలిపారు. అదేవిధంగా మూడు లక్షల కోట్లు కేటాయించిడం పట్ల మహిళలు అందరకి హర్షణీయమని, అలాగే సైన్యంలో శాశ్వత సభ్యత్వం ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా రాజకీయాల్లో కూడా 33%రిజర్వేషన్ కల్పించడం, మహిళ ల పేరున ఆస్తులు రిజిస్ట్రేషన్ కు సంబంధించి స్టాప్ డ్యూటీ లు తగ్గించడం జరిగిందని,అలాగే డ్రొన్ డిడి పథకం క్రింద గ్రామీణ మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి వారికీ ఆర్థిక సహాయం క్రింద నెలకు 15'000రూపాయలు ఆర్థిక సాయం జరిగిందని , ఈ సందర్భంగా మహిళల అభివృద్ధి కి ప్రోత్సహనందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మహిళ మోర్చా తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారు అన్నారు.

# చీకటి నుండి విముక్తి ఎప్పుడు

- వరదలు వస్తే చీకట్లో మగ్గవలసిందేనా

**కూనవరం,పెన్ పవర్,జూలై26.**వరదలు వస్తే చీకట్లో మగవలసిందేనా అంటు కూనవరం మండలంలోని పెదార్కూరు గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామస్తులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గ్రామ పెద్దలు మాట్లాడుతూ వరదలు వస్తే గత 50 సంవత్సరాల నుండి చీకట్లోనే మగ్గుతున్నామని,వర్ష కాలం రాగానే వరదలు రావడం,తగడం ప్రతి సంవత్సరం చూస్తున్నామని అన్నారు. గత 50 సంవత్సరాలు నుండి అనుభవించిన చీకటి నుండి అధికారులు విముక్తి కల్పించాలని గ్రామస్తులు కోరుకున్నారు. అధికారుల దృష్టికి గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధులు,విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్న అధికారులు మాత్రం శాశ్వత పరిష్కారం ఆలోచించక పోవడంతో చీకట్లోనే మగ్గుతున్నామని అన్నారు. కరెంట్ స్తంభాలు ఆర్ అండ్ బి రోడ్డు ప్రక నుండి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి నట్లయితే తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి ఐదు గ్రామ పంచాయతీ పరిధిలోని 20 గ్రామాలకు,కూటూరు ఆసుపత్రి,రెండు ఆశ్రమ పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు.



# బాలిక అదృశ్యం

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 26:** పదహారేళ్ల బాలిక అదృశ్యమైన సంఘటన నార్కెడిమిల్లిగ్రామంలో చోటుచేసుకుంది. అ గ్రామానికి చెందిన పాలా పెద్దిండ్లు 60 సం, కూలి పని చేసుకుని జీవిస్తుంది. తన కు ముగ్గురు సంతానం. తను మనమరాలకి 16 సం,సుమారు నెలరోజులు నుండి తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటుంది. గురువారం తన అమ్మమ్మ కూలి పనులు నిమిత్తం ఉదయం బయటికి వెళ్ళగా తిరిగి వచ్చేసరికి ఇంటి వద్ద తన మనవరాలు కనిపించకపోవడంతో, తన బంధువులకు తెలియపరిచి చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తెలిపినారు.

# అమరవీరుల ఆత్మర్పణమే స్వేచ్ఛ భారతం...

కార్గిల్ దివస్ లో నల్లమిల్లి...




**అనపర్తి,పెన్ పవర్,జూలై 26.**సుమారు 29 సంవత్సరాల క్రితం జరిగిన కార్గిల్ యుద్ధంలో అశువులు బాసిన అమరవీరుల ఆత్మార్పణ ఫలితమే స్వేచ్ఛ భారతావనిలో జీవించగలుగుతున్నామని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కార్గిల్ దివస్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్గిల్ విజయోత్సవ కార్యక్రమాన్ని నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో శుక్రవారం రామకృష్ణారెడ్డి నిర్వహించారు. కుట్రపూరిత ధోరణితో ఆనాడు పాకిస్తాన్ పన్నిన పన్నాగాల నుంచి భారతదేశాన్ని రక్షించుకుని సార్వభౌమాధికారాన్ని నిలబెట్టుకున్నామని ఇది ఆనాటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్పేయికి దక్కుతుందన్నారు. నాటి అమరవీరుల, సైనికుల పోరాట ఫలితమే ఈనాడు అనుభవిస్తున్న ప్రశాంత భారతదేశమన్నారు. రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి కాగడాలు, కొవ్వొత్తులతో నివాళులర్పిస్తూ దేవి చౌక్ వరకు యాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రలో బిజెపి శ్రేణులతో పాటు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్గిల్ యుద్ధం లో పాల్గొన్న మాజీ సైనికులకు ఘన సన్మానం



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జులై, 26:**1999 లో ప్రారంభమైన కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా కార్గిల్ వీరులు,మాజీ సైనికులు జక్కంశెట్టి త్రిమూర్తులు, బి.ఎస్.ఎన్.మూర్తి, ఎమ్.బి.రమణ, ఎన్.ఏస్.నారాయణ, ఎమ్.లక్షనరావు లను ఈరోజు శ్రీ పూర్ణ పుస్కలాంబ సమేత అయ్యప్ప దేవాలయం ధర్మకర్త గోకరకొండ గంగన్న స్వామి నాయుడు అధ్వరం లో వీరులకు భారీ సన్మానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్,వీర తాతాజీ,బసవా సింహాద్రి,వడగన శ్రీను,గోకొరకొండ వీరేశ్వరావు,జవ్వది రాజారావు, రవనం కాసు తదితరులు పాల్గొన్నారు.

# జిఓ నెం. 117 రద్దు చేయాలి

● యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



**కాకినాడ, పెన్ పవర్ జూలై26:** ప్రాథమిక పాఠశాలలను విచ్ఛిన్నం చేసి ప్రాథమిక విద్యా వ్యవస్థని నాశనం చేస్తున్న జిఓ నెంబర్ 117 రద్దు చేయాలని, పాఠశాల విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం యుటిఎఫ్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి నగేష్, టి. రవి చక్రవర్తి లు మాట్లాడుతూ జీవో నెంబర్ 117 రద్దుచేసి, జిఓ ఎంఎస్ నెంబర్ 53 ( అక్టోబర్ 12, 2020) ప్రకారం టీచర్ల ను కేటాయించాలన్నారు. ప్రీ ప్రైమరీతో పాటు ఒకటి నుండి ఐదు తరగతులు ఒకే పాఠశాలగా నడపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు చేయాలన్నారు.

హై స్కూల్స్ నందు రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలని, పాఠశాల లకు మెయింటెనెన్స్ గ్రాంట్ మంజూరు చేయాలి, ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుండి మినహాయించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్యలను పరిష్కరించి, పోస్టుల అప్ గ్రెడేషన్, ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించాలన్నారు. ప్లస్ టు పాఠశాలల్లో పిజిటి పోస్ట్ లకు రెగ్యులర్ ప్రమోషన్లు ఇవ్వాలని, ఎం టి ఎస్ టీచర్లను రెగ్యులర్ చేయాలని ,తదితర 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యమం లో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి నగేష్, తోటకూర రవి చక్రవర్తి ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లు వజ్రపు మహేష్, ఎన్ గోవిందరాజులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో తుప్పలు తొలగించిన రెవిన్యూ డిపార్ట్మెంట్





**కొత్తపేట, పెన్ పవర్ జూలై26:** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండల పూర్వపు తహసిల్దార్ కార్యాలయంలో పెరిగిపోయిన తుప్పలను శుక్రవారం తొలగించారు. తహసిల్దార్ ఎలీషా పర్యవేక్షణలో రెవిన్యూ డిపార్ట్మెంట్ లో ఉన్నటువంటి ప్రతి ఉద్యోగి ఐకమత్యంగా ఏర్పడి చెత్తను తొలగించి నారు,కొన్ని రోజుల క్రితం చిట్టడవిని తలపిస్తు పెరిగిపోయిన తుప్పలను తొలగించాలంటూ సామాజికవేత్త నేను సైతం అడ్మిన్ విష్ణు అధికారులుకు ఈ ఈవిషయం తెలియజేశారు. దీంతో స్పందించిన తహసిల్దార్ ఎలీషా దగ్గరుండి తుప్పల తొలగింపు ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో తహసిల్దార్ ఎలీషాను పలువురు అభినందించారు.

## గోయెంకా కళాశాలకు ఉచితంగా కంప్యూటర్లు పంపిణీ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 26:** గోయెంకా డిగ్రీ కళాశాలలో ఉన్న లాబ్ కు 3 ఎఫ్ స్వాభిమాన్ ఫౌండేషన్ ద్వారా 10 కంప్యూటర్లను ఉచితంగా పంపిణీ చేశారు. దీనికి సుమారు ఐదు లక్షల రూపాయలు వ్యయం అయినట్లు స్వాభిమాన్ ఫౌండేషన్ తెలిపింది. స్వాభిమాన్ ఫౌండేషన్ డైరెక్టర్ సీమా గోయెంకా హాజరయ్యారు. ఆమెకు కళాశాల సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ఆమె కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం కళాశాలలో ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆమె ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి సీమా ప్రసంగించారు. విద్యార్థులకు ఎంతో ఉదారంగా ల్యాబ్ లో కంప్యూటర్ లు ఉచితంగా పంపిణీ చేసిన 3ఎఫ్ స్వాభిమాన్ ఫౌండేషన్ కు డిగ్రీ కళాశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 3ఎఫ్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎడిజెఓ వేమల శ్రీనివాస్, ఫౌండేషన్ సిబ్బంది, గోయెంకా కళాశాల ల్యాబ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు. ఇంగ్లీష్ లెక్చరర్ ఇందిరమ్మ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం




**కాకినాడ. పెన్ పవర్ జూలై 26 :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో" డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం,స్వచ్ఛతా వారోత్సవాలు,ఫ్రైడే డ్రైడే కార్యక్రమము స్థానిక సంజయ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దుమ్ములపేట నందు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం, స్వచ్ఛతా వారోత్సవం నిర్వహించడము జరిగినది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సిబ్బంది దుమ్ములపేటలో పర్యటించి నీటి నిల్వలు ఉండకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి మంచినీటి నందు దోమలు గ్రుడ్లు పెట్టె ప్రదేశాలను గుర్తించి ఆ నీటిని తొలగించారు. జ్వరం వచ్చిన వెంటనే మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు విధిగా చేయించుకొని పూర్తి చికిత్స తీసికోవలసినదిగా సూచించారు .

ఈ కార్యక్రమములో జిల్లా వైద్యాధికారి డా.జె .నరసింహ నాయక్ , డి.ఐ.ఓ.రత్నకుమార్ , డి.ఐ.పి.ఓ.సురేఖ,డి.ఎం.ఓ భాస్కరరావు,ఎస్.యూ.ఓ.రమేష్ తదితర వైద్య, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

## భారత వీరజవాన్ల త్యాగం మరువలేనిది

● డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు




**కాకినాడ. పెన్ పవర్ జూలై 26 :** భరతమాత తలపై మెరిసే మంచు కిరీటమైన కాశ్మీర్ కోసం కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ను ఓడించి భరతమాత సిగలో గులాబిలై వికసించిన అమర వీర జవాన్లకు నివాళులు అర్పించే కార్గిల్ విజయ్ దివస్ ను కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో నిర్విహించినట్లు ఆదిత్య డిగ్రీ ,పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. భరతమాత చిత్రపటానికి పూలమాలలు అర్పించి డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆపరేషన్ విజయ్ విజయానికి 25 వసంతాలు అని, 1999వ సంవత్సరంలో కాశ్మీర్లోని సియాచిన్ ప్రాంతాన్ని ఆక్రమించడానికి పాకిస్థాన్ ప్రయత్నించగా ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టి భారత్ తమ భూభాగాన్ని చేజిక్కించుకుంది. ఆపరేషన్ విజయ్ గా పిలువబడి 60 రోజులపాటు జరిగిన ఈ యుద్ధంలో ఎంతోమంది వీరజవాన్లను కోల్పోయి ఇదేరోజున విజయం సాధించామని తెలిపారు. భారత వీర జవాన్ల త్యాగం మరువలేనిదని, మీత్యాగం వృధాకాదని అన్నారు. విద్యార్థులు జైజవాన్ జైకిసాన్ అని నినాధాలు చేశారు. అనంతరం దేశభక్తి గేయాల పోటీలో విజేతలకు బహుమతులు అందించారు.

ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి ,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, గౌరీ ప్రియ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జమాల్ ఖాన్ సేవలు మరువలేము





● వరద బాధితులకు నేను ఉన్నానని భరోసా ఇచ్చిన జమాల్ ఖాన్.
● ఒడ్డుగూడెం పడవ పై ప్రయాణం

**చింతూరు, పెన్ పవర్, జూలై 26:** వరదనీరు వడ్డిగూడెం గ్రామాన్ని చుట్టూ ముట్టి భయంకరంగా మారటం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకొన్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ శుక్రవారం వీఆర్ పురం మండలం చేరుకొని అక్కడి నుండి మర పడవలపై అతనితో పాటు టి.డి.పి నాయకులు ఒడ్డుగూడెం చేరుకొన్నారు. ఒక పక్క ఉగ్రరూపం లో ఉన్న గోదావరి మరో పక్క వరద నీరు గ్రామాన్ని చుట్టూ ముట్టిన తీరును చూసి జమాల్ ఖాన్ బాధితులకు నేను ఉన్నాను అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. అధికారులు సూచనలు పాటించాలని ఎగువన ఉన్న డొంకరాయి, సీలేరు, చిత్రకొండ, వంటి రిజర్వాయరు లు ఉన్న కారణంగా ఏ సమయంలో నైన వరద పెరగ వచ్చాని, ప్రమాదాన్ని అందరూ దృష్టి లో ఉంచుకొని అధికారులకు సహకరించాలని కోరారు. గ్రామస్తులు మాట్లాడుతూ మాకు నిత్యావసర వస్తువులు మాత్రమే కాకుండా దోమతెరలు. మందులు శాశ్వత గృహనిర్మాణ%శీ%, పరిహారం అందించాలని ప్రజలు కోరారు. దీనికి సమాధానంగా జమల్ ఖాన్ మాట్లాడుతూ తప్పకుండా ప్రభుత్వం తో ఈ విషయం మీరుపడుతున్న ఇబ్బందులు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

అనంతరం యట్టపాక సిఐ రామారావు మాట్లాడుతూ. జేకేసిటి ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో సేవలను అందిస్తున్నారని ఆయనలో ఆ సేవగుణం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో వి ఆర్ పురం ఎస్సై నాగరాజు, ఏఎస్ఐ రాధాకృష్ణ, మరియు తెలుగుదేశం నాయకులు మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, కోట్ల రాజు, అరె వి సీతారాం, ముత్యాల సత్యనారాయణ, జెకె ట్టి ట్రస్ట్ సభ్యులు ఇంతియాజ్, రియాజ్, రమణయ్య, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన ఆదిత్య డిగ్రీ విద్యార్థి



**కాకినాడ. పెన్ పవర్ జూలై 26 :** అంతర్జాతీయ మడ అడవుల ఆవరణ వ్యవస్థ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అటవీ శాఖ నిర్వహించిన వక్తృత్వ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి పి రఘు ప్రథమ బహుమతి సాధించినట్లు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ మడ అడవుల పరిరక్షణ దినోత్సవం కోరింగ అభయారణ్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డా. రాజేంద్ర సింగ్ చేతుల మీదుగా ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి పి రఘు బంగారు పతకాన్ని, ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని, ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సాంస్కృతిక అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా రఘును అటవీశాఖ ఉపఅధికారి అనూష తదితర అటవీ అధికారులు, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్చార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, అధ్యాపకులు అభినందించారు.

## ఎమ్మెల్యేకు హారతులు పట్టిన మహిళలు



**రంగంపేట,పెన్ పవర్, జూలై 26:** అభివృద్ధి పనులు చేస్తున్న ఆర్ అండ్ బి రోడ్డును పరిశీలించడానికి వచ్చిన నియోజవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి మహిళలు హారతి పట్టారు. శుక్రవారం రంగంపేట మండలంలో 6.5 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న రంగంపేట నుండి సింగంపల్లి, చంద్రేడు నుండి దొంతమూరు ఆర్ అండ్ బి రోడ్లను ఆయన పరిశీలించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డులు అభివృద్ధికి పనులు ప్రారంభించారని, మహిళలు హారతి పట్టి ఆహ్వానించారు. పలువురు రోడ్డు అభివృద్ధి ప్రారంభించడానికి కారణం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దేనని అభినందనలు వర్షం కురిపించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్,టీడీపీ మండల అధ్యక్షులు ఎలుగుబంటి సత్తిబాబు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి నీలపాల త్రిమూర్తులు,మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు సాయి రాం,జనసేన పార్టీ మండల అధ్యక్షులు గిరిజాల సత్తిబాబు,నియోజకవర్గం తెలుగురైతు ఉపాధ్యక్షులు మద్దిపూడి సత్తిబాబు,పోతుల వెంకట్రాజు,గుండుబిల్లి ప్రసాద్, ఆర్ అండ్ బి అధికారులు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

● మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత




**కాకినాడ. పెన్ పవర్ జూలై 26 :** ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించి వ్యాధుల బారి నుండి తమ కుటుంబాలను రక్షించుకోవాలని మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత అన్నారు. శుక్రవారం

స్వచ్ఛత వారోత్సవాలలో భాగంగా 6వ డివిజన్ నూకాలమ్మ మాన్యం లో ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ఆఫీసర్ స్వర్ణలత , నోడల్ అధికారి సిహెచ్ భాగ్యలక్ష్మి ,ఆరో డివిజన్ సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు , తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ పోలిపల్లి జగన్, జనసేన నాయకులు కోడి శీను, బి.నాగరాజు,బత్తుల ఉమాదేవి, సంగంరెడ్డి మంగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకాలమ్మ మాన్యం పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలకు నీటి నిల్వలు ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు ఇంటింటికి తిరిగి మంచినీటి నందు దోమలు గుడ్లు పెట్టే ప్రదేశాలను గుర్తించి ఆ నీటిని తొలగించారు. జ్వరం వచ్చిన వెంటనే మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు విధిగా చేయించుకుని పూర్తి చికిత్స తీసుకోవాల్సిందిగా సూచించారు.

## వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**కూనవరం,పెన్ పవర్,జూలై26.** వరదలు సంభవించడంతో ప్రభుత్వం నుండి వరద బాధితులకు నిత్యవసర వస్తువులను మండలంలోని చిన్నార్కుర్,కూటూరు పంచాయితీ లోను, రేషన్ కార్డ్ లేని వారికి 35 కేజీల బియ్యం ఫ్లడ్ రిలీఫ్ సెంటర్లో నిత్యవసర వస్తువులు చిన్నార్కూరు ప్రెసిడెంట్ అభిరామ్,ఎస్ ఐ కె శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఆయా పంచాయితీ లోని గ్రామాలకు రెవెన్యూ సిబ్బందితో పాటు,కూటమి లోని నాయకులు కలిసి కందిపప్పు,మంచి నూనె, ఉల్లిపాయలు, కూరగాయలు,పాలు పంపిణీ చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారానే - రైతుల అభివృద్ధి





**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్, జూలై 26 :** రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ద్వారానే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని హైపర్ ఇంటర్నేషనల్ సంస్థ ఉభయ రాష్ట్రాల అధినేత డాక్టర్ బెన్నీ అన్నారు. శుక్రవారం నాడు పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రం లో నవజీవన్ ఆర్గనైజేషన్ ఏర్పాటుచేసిన రైతు ఉత్పత్తి దారుల సంఘాల అభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రయాసలు పడి అష్ట కష్టాలు పడి రాత్రి పగలు కుటుంబం అంతా శ్రమించి పండించిన పంటకు మద్దతు ధర లేక చాలీచాలని బ్రతుకులు పడుతున్న రైతు సోదరులు బ్రతుకులలో మార్పు రావాలంటే, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం కావాలని తద్వారా రైతు సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ చిట్టిబాబు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎక్కువగా పండే జీడి మామిడి పంట ను కూడా ఈ ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా అమ్మవచ్చని, ఉత్పత్తి దారుల సంఘాలన్నీ బలోపేతం అవ్వాలని అన్నారు. అగ్రికల్చర్ ఏడిఏ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా వ్యవసాయం శాఖ ద్వారా అన్నదాత సుఖీభవ పథకం 90% రైతులతో విత్తనాలు పంపిణీ జరుగుతుంది అన్నారు. పంట కొనుగోలు కేంద్రంలోని అమ్మాలని, ఈ క్రాఫ్ట్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కే సహదేవయ్య, ఆర్గనైజేషన్ సలహాదారులు నీలయ్య, పశువర్ధక శాఖ డాక్టర్ రిక్కీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈశ్వరి, కెవికె సైంటిస్ట్ ఆదర్శ, నవజీవన సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ టి జోసఫ్, సిబ్బంది నాగేశ్వరరావు, బాబురావు, సత్తిబాబు, సాయి వెంకట్, అమలేశ్వరి, అభినయ్, నాగేశ్వరరావు, మౌనిక, ఐదు మండలాల రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# శిశు మరణాల నివారణకు సమన్వయంతో పనిచేయాలి

- అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన రీజనల్ జాయింట్ డైరెక్టర్.






**గంగవరం, పెన్ పవర్, జూలై 26:**శిశు మరణాల నివారణకు ఐసిడిఎస్ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఐసిడిఎస్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయి దేవి ఆదేశించారు. శుక్రవారం

పాత గంగవరంలోని ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ కార్యాలయాన్ని శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ చిన్మయి దేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక అంగన్వాడీ కేంద్రంలో స్టాక్ నాణ్యత, ప్రీస్కూల్ హాజరు, ప్రీస్కూల్ ఆక్టివిటీస్, బరువు తక్కువ పిల్లలకు గ్రోత్ మానిటరింగ్ చేయడం జరిగింది. అనంతరం కార్యాలయంలోని సిబ్బందితో సమావేశం నిర్వహించి ఆఫీస్ నందు రిజిస్టర్స్ పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. బాల్య వివాహాలను అరికట్టడంలో ఇతర శాఖల సహాయ సహకారాలు పొందాలన్నారు. శిశు మరణాలు జరగకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ

లక్ష్మి సూపర్వైజర్ టి సత్యవతి, వి జయలక్ష్మి హాజరయ్యారు

# నేడు మంత్రి అచ్చెం నాయుడు పర్యటన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 26:**రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరపు అచ్చెం నాయుడు శనివారం పశ్చిమ గోదావరి జిల్లాకు రానున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలిస్తారు. అనంతరం అధికారులతో సమీక్షించనున్నారు. తణుకు నియోజకవర్గం దువ్వ ప్రాంతంలోని పంట పొలాలను, ఇరిగేషన్ చానల్స్ ను పరిశీలిస్తారు. అనంతరం తాడేపల్లిగూ డెం మున్సిపల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తారు. అక్కడే సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జిల్లాలోని పంట నష్టాలు పై సమీక్షిస్తారు.

# రికార్డులు భద్రమంటూ రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చిన.

జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి.





**రామచంద్రపురం/అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 26:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ రికార్డుల భద్రతపై పటిష్టమైన చర్య లు గై కొనాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు శుక్రవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆమె సమావేశం నిర్వహించి రెవెన్యూ రికార్డుల భద్రత, వివిధ రకాల ధ్రువపత్రాలు పెండింగ్ అంశాలుమ్యూటేషన్సు పెండింగ్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాల యంలో రెవెన్యూ రికార్డులు అగ్నికి ఆహుతి అయన అనుమానాస్పద సంఘటన నేపథ్యంలో రెవెన్యూ రికార్డుల భద్రతపై మరింత పటిష్టంగా వ్యవహరించాలని సూచించి%శీ%ద న్నారు. 24/7 సమయం రెవిన్యూ రికార్డుల భద్రతపై జరభద్రం వహించాలని సూచించారు. అన్ని రకాల ధ్రువపత్రాలు పెండింగ్ లేకుండా జారి చేయాలని ఆదేశిం చారు. మ్యూటేషన్లు పెండింగ్ లేకుండా అన్నింటినీ పరిష్కరిం చాలని ఆదేశించారు. రెవిన్యూ రికార్డుల భద్రతపై పోలీసు యంత్రాంగం సహకారం కోరా లన్నారు. సాంకేతిక అంశాలలో సమస్యలు ఉత్పన్నమైనట్లయితే వాటిని ఉన్నత స్థాయి అధికారులకు నివేదించి పరిష్కార మార్గాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎస్ సుధా సాగర్, ఐదు మండలాల తాసిల్దార్లు మండల సూపరింటెండెంట్లు, మండల సర్వేయర్లు ఆర్టీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రమకు గుర్తింపుగా సముచిత స్థానం



- చంద్రబాబును కలిసిన దాసు కు హామీ

**కాకినాడ.పెన్ పవర్ జూలై 26:** పార్టీ కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పించి తగిన గౌరవం కల్పిస్తానని ఆంధ్ర రాష్ట్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు, కాపు జేఏసీ కన్వీనర్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసుతో చంద్రబాబు చెప్పారు. శుక్రవారం ఏసుదాసు అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాసు చంద్రబాబుతో మాట్లాడుతూ తాను ఎన్నికలలో టీడీపీ, జనసేన బీజేపీ పార్టీల కూటమికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం 47 అసెంబ్లీ, 10 పార్లమెంట్ నియోజకవర్గంలలో తగు రీతిలో ప్రచారం చేసి గెలుపునకు సహకరించాలని కోరుతూ ప్రచారం చేశానన్నారు. అలాగే తాను పార్టీ నాయకుడిగా కూటమిని గెలిపించాలని అలాగే కాపు సామాజిక వర్గానికి చెందిన వాడిగా తమ సామాజిక వర్గాల ఓట్లన్నీ కూటమికి వేసేలా ఎనలేని పాత్రను పోషించానన్నారు. ఈ సందర్భంగా దాసు ఆ నియోజకవర్గాల్లో తాను చేసిన కార్యక్రమాలకు , ప్రచారాలకు సంబంధించి వీడియోలను, పేపర్ క్లిప్పింగ్లను చంద్రబాబుకు ఒక పుస్తక రూపంలో అందించారు. చిన్న వయసులోనే కాకినాడ రూరల్ మండలానికి ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించి ఎన్నో ప్రభుత్వ భవనాల నిర్మింపజేసి అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సందర్భాన్ని దాసుతో చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దాసుతో చంద్రబాబు మాట్లాడుతూ పార్టీ కోసం నీవు కష్టపడిన విషయాన్ని తమ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్నానని సముచిత స్థానం కల్పించి తగిన గుర్తింపునిస్తానని దాసుతో చంద్రబాబు చెప్పారు. తమ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు తనకు సముచిత స్థానం కల్పిస్తానని ఇచ్చిన హామీ పట్ల ఏసుదాసు హర్షం వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్యం త్రాగునీటి సరఫరా పై శ్రద్ధ పెట్టండి ఎంపీడీవో



**అల్లవరం,పెన్ పవర్,జూలై 24:**స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో బి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇటువల కురిసిన భారీ వర్షాలకు వరదల కారణంగా గ్రామాలలో పంచాయతీ రాజ్ కి వాటిల్లిన నష్టం పై నివేదిక ఇవ్వాలని అన్నారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి మురికి కాలవలలో ఆయిల్ బాల్స్ వేయటం ప్యాగింగ్, దోమలు ముందు స్ప్రే చేయడం, చెత్త కుప్పలు తొలగింపు,త్రాగునీటి ట్యాంకులు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఆగస్టు ఒకటో తారీకు పెన్షన్ పంపిణీకి

సమాయత్తం కావాలని ఇంటి వద్ద లబ్ధిదారులకు పెన్షన్లు సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి కృష్ణమోహన్, ఏఓబి లక్ష్మణరావు, ఈవో ఆర్ డి ఎన్ సత్యనారాయణ కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారాయణ, శ్రీనివాస్, రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు

# ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య



**గండేపల్లి, పెన్ పవర్, జూలై26:** ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అన్ని వసతులు కల్పిస్తూ నూతన ప్రభుత్వం ఉన్నత విద్యనందిస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోర్పు లచ్చయ్యదొర అన్నారు. ఆయన మండలంలో గండేపల్లి జడ్పీ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన పుస్తకాలు, బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కోర్పు సాయితేజ్, పరిమిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెలమాటి కాశీ, హెచ్ఎం వి.వెంకటేశ్వరరావు, వెంపాటి రాజు, ఇప్పిర్ల బాబి, వెంపాటి సతీష్, సుంకవిల్లి రమేష్, పైలా వెంకన్న, చాగంటి సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే యల్లమిల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయురాలు పుష్పనీల ఆధ్వర్యంలో సర్పంచ్ నాగజ్యోతి అధ్యక్షతన విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు మద్దిపూడి వీర్రాజు, ఎంపీటీసీ రవి అశ్విని, టీడీపీ సీనియర్ నాయకులు సుంకవిల్లి వీరవెంకటసత్యనారాయ ణ(సీఎం), బండి రాంబాబు, పెనుమర్తి భాస్కరరావు, నూకతట్టు సుబ్బారావు, పోకల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# 28న పాలకొల్లు చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆత్మీయ సమ్మేళనం



## ముఖ్య అతిథులుగా పాల్గొనున్న రాష్ట్ర మంత్రి నిమ్మల, కేంద్రమంత్రి వర్మ

**పోడూరు, పెన్ పవర్, జులై-26:**ఈనెల 28వ తేదీన పాలకొల్లు ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఈనెల 28న (ఆదివారం) భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు కామర్స్ అధ్యక్షులు కారుమూరి వెంకట సత్య నరసింహారావు తెలిపారు. పాలకొల్లులో శుక్రవారం ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి విచ్చేస్తారని తెలిపారు. వ్యాపార రంగ సమస్యలను ఆయన వివరిస్తూ తరచూ జిఎస్టీ చట్ట సవరణ జరగడం వల్ల వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇన్కమ్ టాక్స్ మాదిరిగానే శాశ్వత నిబంధనలు వర్తింపచేయాలని కోరారు. అలాగే పాలకొల్లు – భీమవరం రహదారిలో రైల్వే ట్రాక్ కు అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. వ్యాపారంగ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందించాలని కామర్స్ సంఘం నాయకులు కోరారు.

# గొల్లపాలెం హైస్కూల్లో విద్యార్థులకు కిట్లు పంపిణీ






**కాజులూరు,పెన్పవర్,జూలై26:**మండల పరిధిలోని గొల్లపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్లో శుక్రవారం గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, టీడీపీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి,గుబ్బల ఏసురాజులు విద్యార్థులకు కింట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్కూల్ ప్రాంగణంలో ఆర్వో ప్లాంట్ అప్పుడప్పుడు సరిగా పనిచేయకపోతే విద్యార్థులకు వాటర్ సమస్య ఎదురవుతుందని పీడీ సునీల్ కుమార్ కూటమి నేతలకు వివరించారు. దీంతో టీడీపీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి విద్యార్థుల సౌకర్యాలనిమిత్తం రూ.5000 లు నగదు అందజేశారు. అలాగే గొల్లపాలెం గ్రామానికి చెందిన మరో వ్యక్తి సాయి శ్రీ ఫ్లెక్స్ తరపున రూ.2000 లు అందజేశారు. ఇలా ఇద్దరు దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు తోడ్పాటనందించడం చాలా గర్వకారణంగా ఉందని హెచ్ఎం అన్నారు. అలాగే తాగునీరు సమస్య ఎప్పుడు వచ్చిన నాకు ఫోన్ చేయండి మినరల్ వాటర్ పంపించే బాధ్యత నాదే అంటూ ఆయన హామీ ఇచ్చారు. దీంతో ఉపాధ్యాయసిబ్బంది, విద్యార్థులు అంతా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం హెచ్ ఎం తో పాటు మరో ముగ్గురు ఉపాధ్యాయులను చంద్రు వీర్రాజు చౌదరి శాలువా తో సత్కరించారు. ఈకార్యక్రమంలో దేగల సతీష్, తోట కృష్ణ, వడ్డి శ్రీనివాస్,ఆర్టోస్ చిన్నా,యేరుపల్లి నాని, గరగ రాంబాబు,బళ్ల ఈశ్వరరావు, అంగర కృష్ణ, అంగర శ్రీను, కోట తాతబ్బాయి, పెంకే అప్పారావు, అత్తిలి వెంకటరమణ, మాత నాగరాజు,చిన్నా డాక్టరు,పంపన కృష్ణ, పల్ల శ్రీను, హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది,పీడీ సునీల్ కుమార్,విద్యార్థులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇసుక విధానంపై మీనా వీడియో కాన్ఫరెన్స్




- పాల్గొన్న జిల్లా కలెక్టర్ అధికారులు




**కాకినాడ.పెన్ పవర్ జులై 26 :**రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నూతన ఇసుక విధానంపై శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..జిల్లా మైనింగ్ అధికారులతో కలిసి హజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నూతన ఇసుక విధానానికి సంబంధించి జిల్లాల్లో ఇసుక కార్యకలాపాలు, ఇసుక తరలింపుకు వివిధ వాహనాలకు ధరలు నిర్ణయం, కొత్త ఇసుక రీచ్చులు గుర్తింపు, డిమాండ్ కు అనుగుణంగా ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచడం, డీ-సెల్టేషన్, స్టాక్ పాయింట్లు, నూతన ఇసుక విధానం పటిష్ట అమలుకు అవసరమైన కార్యాచరణప్రణాళిక వంటి అంశాలపై గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా..జిల్లా కలెక్టర్లతో చర్చించారు. వీడియోకన్ఫరెన్స్ లో జిల్లా అసిస్టెంట్ జియాలజిస్ట్ సీహెచ్.సురేష్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.